ప్రజావాణి
ఎప్పటి వార్తలు
అప్పుడే...
5 PM

మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
శుక్రవారం, ఆగస్టు 14, 2026
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net

### హైదరాబాద్‌లో తిరంగా ర్యాలీ..
## ట్రాఫిక్ ఆంక్షలు



**హైదరాబాద్ :** హైదరాబాద్ శుక్రవారం ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమం, అలాగే తిరంగా ర్యాలీ నేపథ్యంలో ఈ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కార్యక్రమం పూర్తయ్యే వరకు, అలాగే మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పలు రోడ్లలో వాహనాల రాకపోకలను దారి మళ్లించనున్నారు. ముఖ్యంగా సెక్రటేరియేట్, , నెక్లెస్ రోడ్, ట్యాంక్‌బండ్ పరిసరాల్లో ట్రాఫిక్ అంతరాయం కలగనుంది.



- సామరస్యం, సౌభ్రాతృత్వం కోసం పిలుపు
- 'దేశ విభజన భయాందోళనల సంస్మరణ దినోత్సవం' సందర్భంగా ప్రధాని మోదీ ఎక్స్ పోస్ట్
- నివాళులర్పించిన కేంద్ర మంత్రులు అమిత్ షా, ఎస్. జైశంకర్, రాజ్‌నాథ్ సింగ్

### దేశ విభజన బాధితులకు
## ప్రధాని మోదీ నివాళి

**న్యూఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ విభజన సమయంలో తీవ్ర విషాదాన్ని, కష్టాలను ఎదుర్కొన్న బాధితులను స్మరించుకున్నారు. దేశ విభజన భయాందోళనల సంస్మరణ దినం (పార్టిషన్? హారర్స్? రిమెంబరెన్స్ డే) సందర్భంగా వారికి నివాళులర్పించిన ప్రధాని, విభజన వల్ల ప్రభావితమైన ప్రజల ధైర్యాన్ని, స్థైర్యాన్ని కొనియాడారు. ఆ విషాద ఘటనలు మిగిల్చిన గాయాలను గుర్తుంచుకోవడంతో పాటు, దేశంలో ఐక్యత, సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. గతం నుంచి పాఠాలు నేర్చుకుని, ప్రజల మధ్య ఐక్యతను కాపాడుకోవడం ద్వారా బలమైన, సమైక్య భారతదేశాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధాని మోదీ సూచించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేసిన ప్రధాని మోదీ, దేశ విభజన చరిత్రలో ఎన్నో జీవితాలను ఛిన్నాభిన్నం చేసిందని పేర్కొన్నారు. లక్షలాది కుటుంబాలు తమ ఇళ్లు, ఆస్తులు, స్వస్థలాలను వదిలి వెళ్లాల్సి వచ్చిందని, ఎంతో మంది తమ ఆత్మీయులను కోల్పోయారని గుర్తుచేశారు. అలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్న ప్రజల ధైర్యం, స్థైర్యం దేశానికి ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. "ఈ రోజు మనం విభజన భయానక స్మృతి దినోత్సవాన్ని పాటిస్తున్నాం. దేశ విభజన వల్ల ప్రభావితమైన వారందరి ధైర్యాన్ని మనం స్మరించుకుంటున్నాం. అది చరిత్రలో ఎన్నో జీవితాలను ఛిన్నాభిన్నం చేసిన ఘట్టం. కుటుంబాలు చెల్లాచెదురయ్యాయి, ఆత్మీయులను కోల్పోయారు, అపారమైన బాధను అనుభవించారు. అదే సమయంలో, దీనిని అధిగమించి, ప్రజలు ఏమీ లేని స్థితి నుంచి తమ జీవితాలను పునర్నిర్మించుకున్నారు. ప్రతికూలతను విజయంగా మార్చుకున్నారు, మన దేశ ప్రగతికి అపారంగా దోహదపడ్డారు. వారి జీవిత ప్రయాణాలు మానవ స్ఫూర్తి బలాన్ని మనకు గుర్తుచేస్తాయి."

### 1057 మంది భద్రతా సిబ్బందికి శౌర్య,
## సేవా పతకాలు
### కేంద్ర హోం శాఖ కీలక ప్రకటన



- పోలీస్, ఫైర్, జైళ్ల సిబ్బందికి

**1,057 గ్యాలెంట్రీ, సేవా పతకాలు**

**న్యూఢిల్లీ :** దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర హోంశాఖ 1057 శౌర్య, సేవా పతకాలను ప్రకటించింది. ఇందులో పోలీసు, అగ్నిమాపక, హోంగార్డ్స్ సివిల్ డిఫెన్స్, కరెక్షనల్ సర్వీసెస్‌కు చెందిన మొత్తం 1057 మంది సిబ్బంది ఉన్నారు. గ్యాలెంట్రీ అవార్డ్స్కేంద్ర హోంశాఖ ఈసారి 301 గ్యాలెంట్రీ అవార్డులను ప్రకటి ంచింది. అందులో 272 మంది పోలీసులు, 29 మంది అగ్నిమాపక సిబ్బంది ఉన్నారు. ప్రాంతాల వారీగా చూసుకుంటే, నక్సలైట్ (ఎల్‌డబ్ల్యూఈ) ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసిన 197 మందికి, జమ్మూకశ్మీర్?- 51, ఈశాన్య రాష్ట్రాలు-12, ప్రాంతాలు- 41 మందికి ఈ గ్యాలెంట్రీ పతకాలు ప్రకటించారు. సమాజంలో శాంతి భద్రతలను కాపాడడంలో, నేరాలను అదుపులో ఉంచడంలో, ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడంలో ప్రాణాలకు తెగించి పోరాడిన సిబ్బందికి 'మెడల్ గ్యాలెంట్రీ' పతకాన్ని అందజేస్తారు.

## ఇక 'స్మార్ట్'గా రేషన్

- పంద్రాగస్టు నుంచి స్మార్ట్ రేషన్ కార్డులు
- 12 ఏళ్లుగా జిరాక్స్ కాగితాలతోనే..
- మండల కేంద్రాలకు చేరుకున్న కార్డులు
- కొత్త కార్డుల జారీతో అక్రమాలకు అడ్డుకట్ట
- రెండు రోజుల్లో లబ్ధిదారులకు పంపిణీ షురూ




**హైదరాబాద్ :** ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత స్మార్ట్‌గా మారు తోంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రేషన్ కార్డులను పంపిణీ చేస్తామంటూ ఊరిస్తూ వచ్చారు. 12 ఏళ్లకు పైగా జిరాక్స్ కాగితాలే లబ్ధిదారులకు రేషన్ కార్డులుగా ఉపయోగపడుతూ వచ్చాయి. జిరాక్స్ కాగితాలు చినిగిపోతూ ఇబ్బంది పడుతున్న లబ్ధిదారులు రేషన్‌కార్డులు ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పంద్రాగస్టు రోజు నుంచి సరి కొత్త హంగులతో పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డులను అందించడానికి శ్రీకారం చుట్టింది. రాజన్నసిరిసిల్ల జిల్లాలోని మండలాల్లో ఇప్పటికే ముద్రణ పూర్తి చేసు కున్న స్మార్ట్ రేషన్ కార్డులు సిద్ధంగా ఉంచారు.


### ఏపీలో ఆధునాతన అగ్నిమాపక వాహనాలను
## ప్రారంభించిన సీఎం



**అమరావతి, ఆగస్టు 14 ():**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అగ్నిమాపక సేవలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రూ.40 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన 58 ఆధునిక అగ్నిమాపక వాహనాలను సీఎం చంద్రబాబు నాయుడు త్వరలో ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో అగ్ని ప్రమాదాల నివారణ, సహాయక చర్యలను మరింత వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ వాహనాలను సమకూర్చారు. ఈ కొత్త వాహనాల్లో వేర్వేరు అవసరాలకు తగినట్లుగా మూడు రకాలు ఉన్నాయి. గ్రామీణ, అటవీ ప్రాంతాల్లోని అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు 25 అధునాతన ఫైర్‌ఫైటింగ్ వాహనాలను సిద్ధం చేశారు. భారీ అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు నిరంతరాయంగా నీటి సరఫరా చేసేందుకు 20 వాటర్ బౌజర్లను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఇక పట్టణాల్లోని ఇరుకైన వీధులు, రద్దీ ప్రదేశాలకు వేగంగా చేరుకుని సహాయక చర్యలు చేపట్టేందుకు 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్‌ఫైటింగ్ వాహనాలను ప్రత్యేకంగా రూపొందించారు.

### హిందూ కుటుంబాలను వేధిస్తూ.. మైనారిటీలకు
## ఉచిత విద్యుత్ ఇస్తారా?

- రాంచందర్ రావు ఫైర్
- పాతబస్తీలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని రేవంత్ చెప్పారన్న రాంచందర్
- విద్యుత్ బిల్లులు చెల్లించని మైనార్టీలపై సానుభూతి ఎందుకని?
- ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని మండిపాటు



**హైదరాబాద్ :** పాతబస్తీలో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, ఉచిత విద్యుత్ పథకం అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన... కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. పాతబస్తీలోని మైనారిటీలు విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదని, అందుకే వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామనే రీతిలో సీఎం మాట్లాడటాన్ని రాంచందర్ రావు తప్పుబట్టారు. నిబంధనలు పాటించడం లేదని, నిబంధనల ఉల్లంఘన జరిగిందనే సాకుతో హైడ్రా ద్వారా పేద హిందూ కుటుంబాల ఇళ్లను కూల్చివేస్తున్నప్పుడు చూపించని సానుభూతిని, విద్యుత్ బిల్లులు చెల్లించని మైనారిటీల విషయంలో ఎందుకు చూపిస్తున్నారని నిలదీశారు. ఒకవైపు సామాన్య పేద హిందూ కుటుంబాలపై హైడ్రాను ప్రయోగిస్తూ వేధింపులకు గురిచేస్తూ... మరోవైపు మైనారిటీల సంక్షేమం పేరుతో వారు బిల్లులు కట్టకపోవడాన్ని సమర్థిస్తూ ప్రోత్సహించేలా మాట్లాడటం కాంగ్రెస్ నైజానికి నిదర్శనమని మండిపడ్డారు. హిందువుల ప్రయోజనాలను పణంగా పెట్టి మైనారిటీలను ప్రసన్నం ఖిలాఫత్ ఉద్యమం నాటి నుంచి నేటి వరకు విధానంలో ఎలాంటి మార్పు రాలేదని విమర్శించారు.

### తెలంగాణలోని పలువురు ఐఏఎస్ అధికారులపై
## ఈటెల సంచలన వ్యాఖ్యలు




హైదరాబాద్, ఆగస్టు 14: తెలంగాణలోని పలువురు ఐఏఎస్ అధికారులపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో భాగంగా కొంతమంది ఐఏఎస్ ఆఫీసర్లు ఉద్దేశపూర్వకంగా భూములను నిషేధిత జాబితాలో పెడుతున్నారని ఆరోపించారు.

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి నుంచి లేదా అయనకు సంబంధించిన వారి నుంచి క్లారిఫికేషన్ వచ్చిన తరువాత వాటిని క్లియర్ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇది నేరుగా సీఎం కనుసన్నుల్లోనే జరుగుతోందని ఆరోపణలు గుప్పించారు. సిద్ధిపేట, మహబూబాబాద్, మేడ్చల్ - మల్కాజిగిరి, సంగారెడ్డి కలెక్టర్లు ఇందుకు ఉదాహరణగా తెలిపారు. భూముల విలువ ఎక్కువగా ఉన్నచోట ఈ తరహా దందా నడుస్తోందని ఎంపీ వ్యాఖ్యానించారు. ఇది కేవలం బాధితుల నుంచి డబ్బులు వసూలు చేయడంలో భాగమే అని అన్నారు. బాధితులు కాళ్లు అరిగేలా కలెక్టర్ కార్యాలయాలు, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతున్నారని ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు.

# శ్రావణ మాస బోనాల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి-BLR

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 13**
మిర్యాలగూడ మండలం తకెళ్లపాడు గ్రామంలో నిర్వహించిన శ్రావణ మాస బోనాల మహోత్సవంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - దీూ= పాల్గొన్నారు...
ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.శ్రావణ మాస బోనాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన గ్రామ ప్రజలకు, నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు..గ్రామంలో ఆధ్యాత్మికత, ఐక్యత, సాంస్కృతిక సంప్రదాయాలను కొనసాగిస్తూ ఇలాంటి పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.





# నాడు మావోయిస్టులు - నేడు మోడళ్లు

**హైదరాబాద్ :**
ఒకప్పుడు బస్తర్‌లోని దట్టమైన అడవుల్లో ఆకుపచ్చ యూనిఫాంలు ధరించి, తుపాకులు చేత బట్టుకుని తిరిగిన యువతులు, నేడు సంప్రదాయ చేనేత దుస్తులు, ఛత్తీస్‌గఢ్ ప్రత్యేకతను చాటే కోసపట్టు వస్త్రాలు ధరించి ర్యాంప్‌పై నడిచి అలరించారు. ఈ మాజీ మహిళా మావోయిస్టులు ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మాలో ఉన్న ఓ పునరావాస కేంద్రంలో వృత్తి నైపుణ్య శిక్షణ పొందుతున్నారు. 'జాతీయ చేనేత దినోత్సవం' సందర్భంగా రాయ్‌పూర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి నేత కార్మికుల సదస్సులో భాగంగా ఓ ఫ్యాషన్ షోలో క్యాట్?వాక్ ప్రదర్శన చేసి వీక్షకులను అబ్బురపరిచారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్?గా మారింది.'ఇలాంటి రోజు వస్తుందనుకోలేదు' : ఈ బృందంలో సుక్మా జిల్లాకు చెందిన 8 మంది, బీజాపూర్ జిల్లాకు చెందిన ఒకరు ఉన్నారు. వీరిలో ఏడుగురు హైదరాబాద్?లో, మరొకరు ములుగులో పోలీసులకు లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలిసిపోయారు. ప్రస్తుతం పునరావాస కేంద్రంలో పలు వృత్తుల్లో నైపుణ్యం పొందుతున్నారు. రాయ్?పూర్?లో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన నేత కార్మిక సదస్సులో సంప్రదాయ వస్త్రాల్లో ర్యాంప్‌వాక్ చేసి ఆకట్టుకున్నారు. ముంబయికి చెందిన నిపుణులు వారం రోజుల పాటు ఈ యువతులకు ర్యాంప్ వాకింగ్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి యువతులతో మాట్లాడారు. తన జీవితంలో ఇలాంటి రోజు వస్తుందని ఎప్పుడూ ఊహించలేదని ఓ యువతి భావోద్వేగానికి లోనవుతూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.



# నేరాలకు అడ్డాలుగా సోషల్ మీడియా వేదికలు! - పోలీసులకు సవాల్‌గా మారుతోన్న సాక్ష్యాధారాల సేకరణ

**హైదరాబాద్ :**
సినీ, రాజకీయ ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని అశ్లీల పోస్టులు పెట్టడం, మహిళలను వేధించే వ్యక్తులు, పెట్టుబడి మోసాలు వంటివి సైబర్ నేరగాళ్లు చేసేవి సోషల్ మీడియా ప్లాట్‌ఫాం?లలో, యాప్‌లు నిలయాలుగా మారాయి. నేరస్థులు తమ ఆచూకీని తెలియకుండా సాంకేతికతను ఉపయోగించుకుని సులభంగా పట్టుబడకుండా తప్పించుకుంటున్నారు. కొన్ని యాప్‌లలో నియమిత నోడల్ అధికారులు లేరు. నిందితులు ఉపయోగించిన నకిలీ ఖాతాలు లేదా ఐపీ అడ్రస్‌ల వివరాలు కోరుతూ పంపిన ఈ-మెయిల్?కు అవి స్పందించడం లేదు.మొక్కుబడి సమాచారం మాత్రమే : పోలీసులు లీగల్ నోటీసులు జారీ చేసినప్పటికీ, కొన్ని యాప్‌లు కేవలం మొక్కుబడిగా సమాచారం మాత్రమే అందిస్తున్నాయి. సర్వీస్ ప్రొవైడర్ల నుంచి సకాలంలో డేటా అందకపోవడం వల్ల కీలకమైన కేసులలో నిందితులు తప్పించుకుంటున్నారని ఒక పోలీసు అధికారి ఆందోళన వ్యక్తం చేశారు. తెర వెనుక పనిచేస్తున్నసూత్రధారులను గుర్తించడం పోలీసులకు ఒక సంక్లిష్టమైన పనిగా మారింది. సాక్ష్యాలు సేకరించే ప్రతి దశలో ఎదురయ్యే అడ్డంకులు దర్యాప్తు అధికారులకు ఒక పెద్ద సవాలుగా నిలుస్తున్నాయి.ఒక హత్య కేసులో ఇద్దరు అనుమానితులు పారిపోయి, ఫేస్‌బుక్ ద్వారా తమ కుటుంబాలతో సంప్రదింపులు జరుపుతున్నారు. నెల రోజుల క్రితం ఐపీ అడ్రస్ కోరుతూ నిర్వాహకులకు ఈ-మెయిల్ పంపినప్పటికీ, ఎటువంటి స్పందన రాలేదని ఒక ఇన్‌స్పెక్టర్ వ్యక్తం చేశారు.రూ.కోట్ల కాజేసిన ఒక పేరుమోసిన మోసగాడు, తాను ప్రతిరోజూ వేరొక ప్రదేశంలో ఉన్నట్లుగా నమ్మించి, దర్యాప్తు అధికారులను తప్పుదోవ పట్టించడానికి సాంకేతికతను ఉపయోగించాడు. అతను ఒక పాత ఫోన్‌లో నకిలీ ఆధార్ కార్డుతో కొనుగోలు చేసిన సిమ్ కార్డును ఉపయోగించడం వల్లే మేం అతడిని పట్టుకోగలిగామని ఓ డీసీపీ చెప్పారు. సర్వీస్ ప్రొవైడర్లు సహకరించి ఉంటే, మేం విలువైన సమయాన్ని ఆదా చేసుకోగలిగేవాళ్లమని ఆయన నిరాశ వ్యక్తం చేశారు.ఎలా తప్పించుకోగలుగుతున్నారు : సైబర్ నేరగాళ్లు, మాదకద్రవ్యాల స్మగ్లర్లు తమ అక్రమ లావాదేవీలను సులభతరం చేయడానికి ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్, షేర్‌చాట్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్?ఫాంలలో దుర్వినియోగం చేస్తున్నారు. ఇటీవల బాధితులు రూ.లక్షలు కోల్పోయినట్లు ఫిర్యాదు చేసిన తర్వాత ప్లే స్టోర్‌లో లభించిన ఒక నకిలీ పెట్టుబడి యాప్ నిర్వాహకులపై సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు.వీపీఎన్?లతో దొరక్కుండా ప్రయత్నాలు : 'ఐబొమ్మ' కేసులో ప్రధాన నిందితుడిని గుర్తించడంలో దర్యాప్తు అధికారులు గణనీయమైన సవాళ్లను ఎదుర్కొన్నారు. ఆ వ్యక్తి తాను ప్రతిరోజూ వేరొక దేశంలో ఉన్నట్లుగా నమ్మించి, అధికారులను తప్పుదోవ పట్టించడానికి వీపీఎన్? (వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్)ను ఉపయోగించాడు. అదేవిధంగా షెల్ కంపెనీల ద్వారా రూ.3,000 కోట్లు కాజేసిన సుప్రసిద్ధ మోసగాళ్లు వీపీఎన్?లను ఉపయోగించి ఒక నెలపాటు పట్టుబడకుండా తప్పించుకోగలిగారు. యాప్? చిరునామా, నోడల్ అధికారి విదేశాలలో ఉండటం వలన విదేశాల నుంచి సమాచారం అందడంలో ఆలస్యం జరిగింది. అయితే వివిధ సర్వీస్ ప్రొవైడర్లకు ఇటీవల జారీ చేసిన నోటీసులకు సానుకూల స్పందనలు వచ్చాయి. నిందితులు ఉపయోగించిన ఐపీ అడ్రస్‌లు, ఖాతాలకు సంబంధించిన అవసరమైన వివరాలను సకాలంలో అందజేస్తామని వారు అధికారులకు హామీ ఇచ్చినట్లు సమాచారం.



# వాహనదారులకు గుడ్‌న్యూస్ - చిన్నచిన్న ట్రాఫిక్ ఉల్లంఘనలకు కోర్టుల చుట్టూ తిరగక్కర లేదు!

**హైదరాబాద్** నగరానికి చెందిన ఓ యువకుడు రెన్యువల్ చేయని డ్రైవింగ్ లైసెన్స్?తో వాహన తనిఖీల్లో పట్టుబడ్డాడు. ట్రాఫిక్ అధికారి ఫైన్ వేయగా, గతంలో ఉన్న చలనాలతో కలిపి అతడిపై క్రైం రికార్డు నమోదైంది. నూతన సవరణ చట్టం ప్రకారం- ఇలాంటి ఉల్లంఘనలకు న్యాయస్థానానికి వెళ్లాల్సిన పని ఉండదు. క్రిమినల్ నేరంగా దీనిని పరిగణించరు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించే యువతకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో కేసుల పరంగా ఎదురయ్యే ఇబ్బందులు ఇకపై తొలగనున్నాయి.కేంద్రం రూపొందించిన జన్? విశ్వాస్ సవరణ చట్టం -2026 ఈనెల 15వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. మోటర్ వెహికల్ యాక్టులో తీసుకొచ్చిన కీలక మార్పులు ప్రభావం చూపనున్నట్లుగా తెలుస్తోంది. నూతన మార్పులు, నిబంధనలపై రవాణా, పోలీస్ శాఖల అధికారులు, సిబ్బందికి సరైన అవగాహన అవసరం అనే అభిప్రాయం నిపుణుల్లో వ్యక్తమవుతోంది.సానుకూలతలు :కేసులు సత్వరంగా పరిష్కారమయ్యే అవకాశం : చిన్నపాటి ట్రాఫిక్ ఉల్లంఘనలు, సాంకేతిక లోపాలపై న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. ఈ-చలానాలు, జరిమానాలు డిజిటల్ వేదికల్లో నేరుగా చెల్లించేందుకు అవకాశం ఉంటుంది. దీనివల్ల కేసులు మరింత వేగంగా పరిష్కారం అవుతాయని రవాణా శాఖ అధికారి అన్నారు.క్రిమినల్ ముద్ర నుంచి రక్షణ : వాహన డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ ఆలస్యం వంటివాటిని కొత్త చట్టం కింద నేరంగా పరిగణించరు. ఇలాంటి వెసులుబాట్లు ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నిస్తున్న యువత, ఇతర డ్రైవర్లకు ఉపశమనం కలిగిస్తాయని నగరానికి చెందిన న్యాయవాది ఒకరు అభిప్రాయపడ్డారు.వ్యాపార, రవాణా రంగానికి ఊరట : వాణిజ్య వాహన రవాణా నిబంధనలు మరింత సరళతరం కానున్నట్లుగా తెలుస్తోంది. కొత్త నిబంధనలతో చిక్కులు తగ్గి సరుకు రవాణా మరింత సులభతరం అవుతుందని ట్రాన్స్‌పోర్ట్ నిర్వాహకులు, లారీల యజమానులు చెబుతున్నారు.
అమల్లో ఉన్న సవాళ్లు :అధికార దుర్వినియోగానికి పాల్పడే అవకాశం: కోర్టుల ప్రమేయం లేకుండా కార్యనిర్వాహక అధికారులే ఫైన్(జరిమానా)) విధించడం వల్ల అవినీతి లేదా అధికార దుర్వినియోగానికి దారితీసే అవకాశం ఉంటుందని న్యాయ నిపుణులు చెబుతున్నారుం.



# ఈ నెల 23 అర్ధరాత్రి నుంచి ఆటోలు, క్యాబ్‌లు బంద్ - ప్రకటించిన కార్మిక సంఘాలు



**హైదరాబాద్ :**ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23 అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు వివిధ కార్మిక సంఘాల నాయకులు ప్రకటించారు. హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో ఉన్న సుందరయ్య కళా నిలయంలో రాష్ట్ర ఆటో, యాప్ ఆధారిత రవాణా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన సమావేశంలో 17 కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.లక్షలాది ఆటో, రిక్షాలతో హైదరాబాద్ దిగ్బంధిస్తాం : ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, సమ్మెలో భాగంగా ముఖ్యమంత్రి నివాసం, అసెంబ్లీ, ప్రజా భవన్‌లను ముట్టడించే కార్యక్రమాలు చేపడతామని ఐకాస కన్వీనర్ బి.వెంకటేశం తెలిపారు. లక్షలాది ఆటో రిక్షాలతో హైదరాబాద్‌ను దిగ్బంధిస్తామని ఆయన హెచ్చరించారు. ఆటో, రవాణా రంగాల కార్మికుల కోసం సంక్షేమ మండలిని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు అనుగుణంగా ఆటో మీటర్ ఛార్జీలను పెంచాల్సిన అవసరాన్ని వారు నొక్కి చెప్పారు.ప్రభుత్వం కొత్త యాప్?ను ప్రవేశపెట్టాలి : ఓలా, ఉబర్, ర్యాపిడో స్థానంలో ప్రభుత్వం సొంతంగా కొత్త యాప్‌ను ప్రవేశపెట్టాలని వారు కోరారు. అలాగే ఆటో డ్రైవర్లకు రూ.12,000 ఆర్థిక సహాయం అందించే పథకం అమలుపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గాజుల ముఖేశ్? ?గౌడ్, మారయ్య, శ్రీకాంత్, రవిశంకర్, ప్రవీణ్, మల్లేశ్? ?గౌడ్ తదితర నాయకులు సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఆటో, రిక్షా డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు సమర్పించేందుకు ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వ ఉన్నతాధికారులను కలిశామని వారు తెలిపారు. గతంలో జరిగిన ఒక రోజు సమ్మె సమయంలో తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చినప్పటికీ, ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా నెరవేరలేదని వారు ఆరోపించారు.డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం ఆగదు : తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగుతుందని వారు ప్రకటించారు. ఈ సందర్భంగా నిరవధిక బంద్‌ను తెలియజేసే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి (టీఎస్టీయూసీ), శివానంద్ (టీఏఎమ్?డీయూ), శ్రీనివాస్ (జీయూటీఎస్?), జావా (జీహెచ్?ఏడీయూ), దయానంద్ (టీటీడబ్ల్యూయూ), కొమురయ్య (టీఏడీయూ) రాజు గౌడ్ (క్యాబ్? యూనియన్?), ఐకాస నేతలు రవికుమార్, సలీం, మజాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఊరికి 2 పంచాయతీలు, ఇద్దరు సర్పంచ్‌లు - ఎవరిది ఏ ఊరో తెలియక అంతా తికమక!



ఏ ఊరికైనా ఒక సర్పంచి. ఒకటే గ్రామ పంచాయతీ, మండలం ఉంటుంది. కానీ ఈ గ్రామానికి మాత్రం ఇద్దరు సర్పంచులు ఉండటం విశేషం. అంతేకాదు ఆ పల్లె రెండు పంచాయతీలే కాదు, రెండు మండలాల పరిధిలో ఉంది. అన్నీ డబుల్? ఉన్నా సమస్యలూ రెట్టింపు స్థాయిలో ఉండటం విచారకరం. ఈ వివరాలు తెలియాలంటే సూర్యాపేట జిల్లా నాగారం మండలం కంచుగట్లగూడేనికి వెళ్లాల్సిందే.ఏ మండలానికి వెళ్లాలో తెలియని పరిస్థితి : ఈ గ్రామంలో మొత్తం 50 కుటుంబాలు, 147 మంది ఓటర్లున్నారు. జాజిరెడ్డిగూడెం మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామానికి 12 కుటుంబాలను (42 మంది ఓటర్లు), మిగిలిన 38 కుటుంబాలను (105 మంది ఓటర్లు) నూతనంగా ఏర్పాటు చేసిన నాగారం మండలంలోని పేరబోయినగూడెం గ్రామ పంచాయతీకి కేటాయించారు. దీంతో ఇక్కడి ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల్లో పని నిమిత్తం కొంత మంది 6 కి.మీ దూరంలో ఉన్న జాజిరెడ్డిగూడెం మండల కేంద్రమైన అర్వపల్లికి వెళ్లాలి. మరికొంత మంది మూడు కి.మీ దూరంలో ఉన్న నాగారానికి వెళ్లాల్సి వస్తుంది. ఇదిలా ఉండగా ప్రజలు ఇరు మండలాలకు చెందిన వారు కాడవంతో ఆయా మండలాల అధికారులు పనుల నిమిత్తం వస్తున్న ప్రజలు ఏ మండలానికి చెందిన వారో నిర్ధారించుకోలేక కొన్నిసార్లు అయోమయానికి గురవుతూ వారిని రెండు మండల కేంద్రాల చుట్టూ తిప్పుతున్నారు.'గతంలో ఉమ్మడి జాజిరెడ్డిగూడెం మండలంగా ఉన్నప్పటి నుంచి 60 ఏళ్లుగా మా గ్రామం మొత్తాన్ని ఒకటిగానే ఉంచాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో మేం ఇబ్బందులు పడుతున్నాం. కలెక్టర్ స్పందించి గ్రామాన్ని మొత్తం ఒకే పంచాయతీగా కేటాయించి అభివృద్ధి చేయాలి" - దడిగే మల్లేశ్, గ్రామస్థుడుపేరబోయినగూడెం పరిధిలోకి తేవాలని కోరుతున్న గ్రామస్థులు : గ్రామంలో మురుగు కాల్వల శుభ్రత, వీధి దీపాలు, గ్రామ సభల నిర్వహణ విషయాల్లో రెండు పంచాయతీల మధ్య నిర్లక్ష్యానికి గురవుతూ వెనకబడి పోతున్నారు. అలాగే గ్రామంలో గ్రామ సభలు, ఎన్నికలు వచ్చినప్పుడు ఒకే గ్రామానికి చెందిన ప్రజలు వేర్వేరు పంచాయతీలకు వెళ్లాల్సి వస్తోంది. ఇలా రెండు పంచాయతీల కింద ఉండటంతో అధికారులు, నాయకులు ఎవరూ పట్టించుకోవడం లేదని, కనీసం ఊరికి రహదారి సౌకర్యం కూడా సరిగా లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరికొంత మంది మూడు కి.మీ దూరంలో ఉన్న నాగారానికి వెళ్లాల్సి వస్తుంది. ఇదిలా ఉండగా ప్రజలు ఇరు మండలాలకు చెందిన వారు కాడవంతో ఆయా మండలాల అధికారులు పనుల నిమిత్తం వస్తున్న ప్రజలు ఏ మండలానికి చెందిన వారో నిర్ధారించుకోలేక కొన్నిసార్లు అయోమయానికి గురవుతూ వారిని రెండు మండల కేంద్రాల చుట్టూ తిప్పుతున్నారు.'గతంలో ఉమ్మడి జాజిరెడ్డిగూడెం మండలంగా ఉన్నప్పటి నుంచి 60 ఏళ్లుగా మా గ్రామం మొత్తాన్ని ఒకటిగానే ఉంచాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో మేం ఇబ్బందులు పడుతున్నాం. కలెక్టర్ స్పందించి గ్రామాన్ని మొత్తం ఒకే పంచాయతీగా కేటాయించి అభివృద్ధి చేయాలి" - దడిగే మల్లేశ్, గ్రామస్థుడుపేరబోయినగూడెం పరిధిలోకి తేవాలని కోరుతున్న గ్రామస్థులు : గ్రామంలో మురుగు కాల్వల శుభ్రత, వీధి దీపాలు, గ్రామ సభల నిర్వహణ విషయాల్లో రెండు పంచాయతీల మధ్య నిర్లక్ష్యానికి గురవుతూ వెనకబడి పోతున్నారు. దీంతో తమ గ్రామాన్ని మొత్తం దగ్గరలో ఉన్న పేరబోయినగూడెం పరిధిలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com